


# విజయభాను




హైదరాబాద్, బుధవారం 04-10-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 37 సంచిక : 21 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సాగునీటి కల్పనకు
# అగ్ర తాంబూలం



వెంకటాపురం: పొక్కిలి బారిన నేలను పచ్చగా మార్చేందుకు గాను తమ ప్రభుత్వం సాగునీటి వనరులకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వెంకటాపురం మండలం మల్లాపురం వద్ద రూ.221.47 కోట్ల వ్యయంతో నిర్మించిన జలాశయాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞానికి పాల్పడిన కాంగ్రెస్ పాలకులు సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో 34 ప్రాజెక్టులను చేపట్టి ఏ ఒక్కటీ పూర్తి చేయలేదన్నారు. అసంపూర్తిగా ఉన్న సాగునీటి పథకాలతో పాటు కొత్తవి నిర్మించడానికి ప్రణాళికలు రచించామన్నారు.

ఈ తరుణంలోనే 10,132 ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే పాలెంవాగు ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఐదు నెలల వ్యవధిలోనే జాతికి అంకితం చేసినట్లు ప్రకటించారు. గత పాలకులు చేసిన పాపం కారణంగా ఆదిలాబాద్, నల్గొండ, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న సుమారు ఎనిమిది ప్రాజెక్టులను పూర్తి చేసి ఇప్పటికే 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నామని చెప్పారు. మిషన్ కాకతీయ కింద మూడు దఫాలుగా రూ.75 వేల కోట్లు వ్యయం చేసి చెరువులను పునరుద్ధరించామని అన్నారు. నూతనంగా 5 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించామన్నారు.

**సాగునీటి పథకాలు మన్యానికి అంకితం**
**తుమ్మల నాగేశ్వరరావు**

గిరిజన ప్రాంతంలోని మధ్య తరహా సాగునీటి పథకాలను తన హయాంలో పూర్తి చేసి మన్యానికి అంకితం చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పథకాన్ని పూర్తి చేసేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే క్రమంలో వాజేడు మండలం మోడికుంట ప్రాజెక్టుకు పూర్తి తరువాయి 2లో

## దేశాభివృద్ధికి మార్గం
# నదుల అనుసంధానమే

- నదుల పరిరక్షణకు సహకరించాలి
- తెలుగు భాషను తప్పనిసరి చేయాలి
- మాతృభాష కన్ను.. పరభాష కళ్లద్దం
- అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి తన మనస్సు ఉవ్విళ్లూరుతోందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా చూడాలని తన మనసు కోరుకుంటోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారులు, జల రవాణా ప్రాజెక్టులకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నదులు ఇంకిపోతున్నాయని.. నదుల అనుసంధానం చాలా అవసరమని పేర్కొన్నారు. తరువాయి 2లో



# ఎయిమ్స్ ప్రజలకు జీవనరేఖ

### ఈ రాష్ట్రం కోసం పనిచేయడం అద్భుత అవకాశం
### ప్రధాని నరేంద్ర మోదీ

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌తో తనకు విశేష బాంధవ్యం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ రాష్ట్రం కోసం పని చేసే అవకాశం తనకు వస్తే, అదొక అద్భుతంగా భావిస్తానని చెప్పారు. అఖిల భారత వైద్య, విజ్ఞాన శాస్త్రాల సంస్థ (ఎయిమ్స్)కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇక్కడికి వచ్చే యాత్రికులు చాలా దూర ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని, వారికి ఎయిమ్స్, చికిత్సలు తరువాయి 2లో

## అందరి సహకారంతో ప్రశాంతంగా ముగిసిన సిరిమానోత్సవం
### విజయనగరం జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం: విజయనగరం పట్టణంలో శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవం కన్నుల పండువగా మంగళవారం సాయంత్రం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు చర్యలు, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో సత్ఫలితాలనిచ్చింది. సిరిమానోత్సవం ప్రారంభోత్సవానికి ముందే కొన్ని చోట్ల బ్యారికేడ్లు మూసివేయడంతో సిరిమాను తిరిగే ప్రధాన రహదారికి చేరుకునేందుకు భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ దృష్టికి కొంతమంది పాత్రికేయులు తీసుకుని రావడంతో జిల్లా ఎస్పీ జి. పాలరాజు తక్షణమే స్పందించి మూడు లాంతర్లు నుండి కోట జంక్షన్ వరకు కలియ తిరిగి భక్తులు సిరిమాను తిరిగే ప్రాంతానికి చేరే విధంగా బ్యారికేడ్లు నుండి భక్తులను అనుమతించాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. సిరిమాను తిరిగే మూడు సార్లు ఎస్పీ కూడా తరువాయి 2లో

# ఉత్తర తెలంగాణకు గుండెకాయ సింగరేణి

### వారసత్వ ఉద్యోగాలు సాధించాలంటే అధికార పక్షాన్ని ఓడించాల్సిందే!
### రాజకీయ ఐకాస ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం



భూపాలపల్లి : ఉత్తర తెలంగాణ రాష్ట్రానికి సింగరేణి గుండెకాయ వంటిదని రాజకీయ ఐకాస ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లిలో టీజేసీ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన కోదండరాం ముందుగా అంబేడ్కర్, జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వకాలంలో తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి వేలాది కుటుంబాలకు అన్నం పెట్టిన సంస్థ సింగరేణి అని అన్నారు. ప్రస్తుత పాలకుల విధానలతో కార్మికులను అగాథంలోకి నెట్టే ప్రయత్నం జరుగతోందన్నారు. వారసత్వ ఉద్యోగాలు సాధించాలంటే అధికార పక్షం టీజీబీకేఎస్‌ను ఓడించి తీరాల్సిందేనన్నారు. ఈ ఒటమితోనైనా ప్రభుత్వ వె%ఖరిలో మార్పు వస్తుందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాజీకయ ఐకాస ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని భావిస్తున్న తరుణంలో రాత్రి 2 గంటలకు పోలీసులు వచ్చి తనతో పాటు 28 మందిని అక్రమంగా అరెస్టు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఏర్పడిన ప్రభుత్వం తరువాయి 2లో

## ఉత్తర, దక్షిణ భారతాలను కలపాలంటే ఏపీ కీలకం

**ఏపీ అభివృద్ధికి కేంద్రం చేయూతనివ్వాలి**
**మొదటి ప్రాజెక్టుగా ముక్త్యాల-విజయవాడ**
**గడ్కరీని సత్కరించిన సీఎం బాబు**



అమరావతి : కార్యక్రమంలో పాల్గొన్న సీఎం తరువాయి 2లో




## టేకిట్ ఈజీ



హాలిడేస్ అయ్యాయి... త్వరగా
ఫ్రెషప్ అవ్వండి!
అసలే అంతా ట్రాఫిక్ జామ్ !!

# మహిళా ఖైదీలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దు



మాదన్నపేట: గాంధీ జయంతిని పురస్కరించుకొని చంచల్‌గూడ మహిళా జైల్లో నిర్వహించిన ఖైదీల సంక్షేమ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డా. యోగితా రాణా, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి డా. రాధారాణిలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా ఖైదీలు చేతి వృత్తులు, ఇతర శిక్షణల్లో పాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. జైళ్ళలో ఉంటున్న ఖైదీలకు ప్రభుత్వం అందిస్తున్న న్యాయ సహాయాలపై అవగాహన కల్పించారు. మహిళా ఖైదీల హక్కుల గురించి ఆమె తెలియచేశారు. తెలంగాణ జైళ్ళలో అమలవుతున్న జైళ్ళ సంస్కరణల గురించి తెలంగాణ జైళ్ళ శాఖ ఇన్‌ఛార్జి ఐజీ ఆకుల నర్సింహా వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీఐజీ సైదయ్య, జైలు పర్యవేక్షణాధికారి వెంకటలక్ష్మి, జైలరు అమరావతి పాల్గొన్నారు.